## పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గించి సామాన్యులను ఆదుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గించి సామాన్య,మధ్య తరగతి ప్రజలపై పడుతున్న భారాలను తగ్గించాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని రామలక్ష్మణ జంక్షన్ వద్ద గల కామ్రేడ్ ఎస్.ఆర్.దాసరి క్రాంతిభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గినా మన దేశంలో ధరలు తగ్గించకుండా విపరీతంగా కేంద్ర ప్రభుత్వం పెంచుతూ ప్రజలపై పెనుభారాలు మోపిందని ఆరోపించారు. పెట్రోలు, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించి సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఆదుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేస్తున్న సుంకాలు వెంటనే రద్దు చేయాలని కోరారు. పెంచిన విద్యుత్ బిల్లులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మతోన్మాద బీజేపీ వలన దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపైన, మహిళలపై దాడులు పెరిగాయని, మణిపూర్ మహిళలపై జరిగిన దాడులు, మానభంగాలు, హత్యలు ప్రపంచంలో దేశ పరువు తీసేసాయని అన్నారు. ప్రభుత్వ విధానాలు వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు పాల పోలారావు, భవన నిర్మాణ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యు.సూర్యనారాయణ, మత్స్యకార్మిక సంఘం నాయకులు నాగుల తవుడు, మహిళా సంఘం నియోజకవర్గ నాయకురాలు ఎస్.నీలవేణి, గీత కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి జాకా పాపారావు తదితరులు ఉన్నారు.

## నివగాం గులుమూరు దుస్థితిపై నిరసనల వెల్లువ : మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర-కొత్తూరు:మండలం నివగాంగులుమూరు మద్యన గల 9 కిలోమీటర్ల రోడ్డు ఎంతో ప్రాధాన్యత గలది 15 ఏళ్లక్రితం ఇది. బిటి రోడ్ నివగాం పరిసరాల సుమారు 20 గ్రామాలకు ఒడిశా నుండి హిరమండలం ప్రాంతం అక్కడ నుండి శ్రీకాకుళం వెళ్లాలనుకునే వారికి ఈరోడ్ అడ్డుదారి 15 యేళ్ల పైగా మరమత్తులు లేకపోవడం నివగాం .అకులతంపర వంశధార ఇసుక రెంపులు వల్ల తిరిగే లోడ్ లారీలు రాకపోకలుతో ఈ నివగాం గులుమూరు బిటి రోడ్ నేడు బాగా గోతులుగా మారింది. ఎంతో ప్రాధాన్యతగల ఈ రోడ్ దుస్తితి స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి పట్టించుకోవడంలేదన ఈ నిరసనలో పాల్గొన్న టీడీపీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి విమర్శలు చేశారు. పంచాయితీరాజ్‌శాఖ పరిధిలోనున్న నివగాం గులుమూరు రోడ్ పునర్‌నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి : సర్పంచ్ ప్రతినిధి ఈశ్వరరావు

విశాలాంధ్ర-కవిటి : పంచాయతీలోని గ్రామాలు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మండలంలోని బెలగాం పంచాయతీ పరిధిలోని రాపాకపుట్టుగ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం రెండు లక్షల 50 వేల రూపాయల నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మాణంకు సవసాన పుట్టుగ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం కొరకు రెండు లక్షల 50 వేలు గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో సర్పంచ్ ప్రతినిధి మద్దిలి ఈశ్వరరావు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో లక్ష రూపాయల పంచాయతీ నిధులతో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేతాజీ,వైస్ సర్పంచ్ ధర్మాన చిరంజీవులు, గ్రామ పెద్దలు ఎర్రయ్య, శంకర్, తులసిదాస్,సేసయ్య, హరికృష్ణ, పాపారావు, ఆనంద్, తుంబయ్య, దాలయ్య, ధర్మయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి చేరుకున్న ఇ.వి.ఎంలు

- రెండు రోజుల్లో 7వేల వి.వి పేట్స్ రానున్నాయి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లా కేంద్రానికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) చేరుకున్నాయి. శ్రీకాకుళం జిల్లా కలెక్టరెట్ కార్యాలయ ఆవరణలో ఈవీఎంలను భద్ర పరిచేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన భవనంలో భద్రపరిచారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ లాఠకర్ సంబంధిత అధికారులతో కలిసి అన్ని కోణాల్లో భవనాన్ని పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎంలు గోడౌన్ ఖరారు చేశారు. ఎన్నికల కమిషన్, ప్రధాన ఎన్నికల అధికారి వారి ఆదేశాల ననుసరించి విశాఖపట్నం కలెక్టరెట్ నుండి 1,440 బ్యాలెట్ యూనిట్లు (బి.యులు), 2,100 కంట్రోల్ యూనిట్లు (సి.యులు)వచ్చాయి. రానున్న రెండు రోజుల్లో 7 వేల వి.వి పేట్స్ రానున్నయన్నారు. ఈవీఎంలను పరిశీలించుటకు ప్రతినిధులను పంపించాలని, వారి సమక్షంలోనే గోడౌన్ తెరవడం జరుగుతుందని జిల్లా యంత్రాంగం అన్ని రాజకీయ పార్టీలకు సూచించింది. విశాఖ నుంచి జిల్లాకు కేటాయించిన ఈవీఎంలు జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి మురళీ కృష్ణ, ఈవీఎంల స్వీకరణ ప్రక్రియను ఆదివారం పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2342 పోలింగ్ కేంద్రాల్లో బి.ఎల్.ఓ లను నియమించడం జరిగిందని, బి.ఎల్.ఓలు ఇంటింటికి తిరిగి ఓటరు నమోదు, తొలగింపు, మార్పులు చేర్పులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పొలిటికల్ పార్టీలు కూడా బూత్ లేవేల్ ఏజెంట్స్ ఏర్పాటు చేశారని ప్రజలందరూ సహకరించా లన్నారు. ఈవీఎంల స్వీకరణ ప్రక్రియకు వివిధ పార్టీల ప్రతినిధులు రౌతు శంకరరావు (వైఎస్ఆర్సిపి), బొకర నారాయణ రావు, (బిఎస్పి), పి.ఎం.జె బాబు (టిడిపి), ఇప్పిలి సీతారాజు (బి.జె. పి) తదితరులు హాజరయ్యారు.

## కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారానికి లక్ష సంతకాల సేకరణ

- జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు

విశాలాంధ్ర-కవిటి : ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారానికి లక్ష సంతకాలు సేకరణ కార్యక్రమం చేపడుతున్నట్లు ఇచ్ఛాపురం జనసేన పార్టీ ఇన్చార్జి దాసరాజు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఇచ్ఛాపురం జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా 9వరోజు కవిటి మండలం బి గొనపపుట్టుగ పంచాయితీలోని తుంగాన పుట్టుగ,చెవిటి పుట్టుగ, కొర్రాయి పుట్టుగ, బెవర పుట్టుగ, బాలాజీపుట్టుగ, పద్రిపుట్టుగ, బంజుపుట్టుగ, లొట్టుపుట్టుగ, తడకపుట్టుగ, గొనపపుట్టుగ గ్రామాల్లో ప్రతీ ఇంటికి వెళ్లి జన సైనికులు, వీర మహిళలు సంతకాలు సేకరించారు. లక్ష సంతకాల సేకరణలో భాగంగా సుమారు 1800 సంతకాలు ఆదివారం సేకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైపల్లి ఈశ్వర్ రావు,మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా, డొక్కరి ఈశ్వర్ రావు, రోకళ్ళ భాస్కర్, అంగ సురేష్,వీర మహిళ

శైలజ, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దుగాన దివాకర్, బడగల రామకృష్ణ, లోళ్ళ సాగర్, మనోజ్, దేవా, భీమా రావు, రమణ, శివ, చందు, వల్లభ, సతీష్, రమణమూర్తి, నవీన్, నియోజక వర్గ జన సైనికులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్‌ను అభివృద్ధి చేయాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

విశాలాంధ్ర-పలాస : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్సు, హెల్పర్సు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ కోరారు. రెండో రోజు ఆదివారం స్థానిక ఎస్ఎంసి కళ్యాణ మండపంలో నిర్వహించిన యూనియన్ 8వ జిల్లా మహాసభలో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు డి.సుదర్శనం అధ్యక్షతన జరిగిన సెమినర్‌లో సుబ్బరావమ్మ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు ఉపయోపడే పథకాన్ని క్రమేపి దూరం చేస్తుందని ఆరోపించారు. లబ్దిదారుల సంఖ్యను తగ్గించడానికి ఆధార్ కార్డును లింక్ చేసిందని, ఈ పథకానికి నిధులు పెంచాలని, పిల్లల విద్య బలోపేతం చేయాలని, అందరికి నాణ్యమైన

ఆహారం అందించాలని కోరారు. 2023-24లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదరికం, పౌష్టికాహార లోపం, ఆకలి సమస్యలను తీర్చే విధానం లేదని, ధనవంతులకు మాత్రమే ప్రభుత్వం అనుకూలంగా ఉందని విమర్శించారు. ప్రపంచంలో ఆకలి తీవ్రంగా ఉన్న దేశంలో భారత్ ఉందని, అయినా ఆహారం కోసం 90వేల కోట్ల రూపాయలు తగ్గించారని, దేశం మొత్తం కలిపి కేవలం 20,554 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం దివంగత నేత వైఎస్ఆర్ పేరుతో అమలవుతున్న పథకంలో గర్భిణీలు, బాలింతలకు ఇస్తున్న ఆహారం సరిపోవడం లేదని, సరుకుల ధరలు పెరుగుతున్నా కూడా వాటికి తగ్గట్లుగా నిధులు కేటాయింపు పెంచడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అంగన్వాడీలకు సకాలంలో వేతనాలు, బిల్లులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో పి.తేజేశ్వరరావు, ఎస్.గణపతి, ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.మంజులకుమారి, బి.ఆదిలక్ష్మీ, కె.కళ్యాణి, పి.లతదేవి, వి.హేమావతిలు పాల్గొన్నారు

## మంచినీటి బోరు నిర్మాణం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : మండలం గరుడభద్ర పంచాయతీ తర్లాగడూరులో శ్రీరామాలయంలో భక్తుల కోసం జిల్లా పరిషత్ నిధులతో మంచినీటి బోరు వేశారు. ఈ మంచినీటి బోరు నిర్మాణానికి గూడ గిరిజ ఈశ్వరరావు భూమి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ పాలిన శ్రావణి శ్రీనివాస్ కృషితో ఈ నిధులు మంజూరయ్యాయని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం.పార్వతి, కె.కృష్ణ, వై.సంతోష్ కుమార్, ఎం.చంద్రభూషణ్, ఎం.రఘు, ఎం.భీమారావు, కె.సురేష్, కె.సంతోష్, రాజేష్, దేవ, జయమ్మ, కృష్ణవేణిలు పాల్గొన్నారు.

## మీనామృతంతో నాణ్యమైన పంటలు

విశాలాంధ్ర-సోంపేట : మీనామృతంతో నాణ్యమైన పంటలు పండించవచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇన్‌చార్జ్ కుమారి ఆధ్వర్యంలో ఈ మండలం పలాసపురం గ్రామంలో రైతుల సమక్షంలో మీనామృతం ద్రావణాన్ని ఆదివారం తయారు చేశారు. ఈ ద్రావణం తయారీలో చేపల వ్యర్థాలు, బెల్లం ఉపయోగించినట్లు పేర్కొన్నారు. కొద్ది రోజులు నిల్వ ఉంచి ఈ ద్రావణాన్ని ప్రతిరోజు కలువుతూ పంటపై పిచికారి చేయడం వల్ల పంట నాణ్యత, పరిమాణం పెరిగ అధిక దిగుబడులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పుష్పలత, అశోక్, తదితర రైతులు పాల్గొన్నారు.

## ఎచ్చెర్లలో జనసేన కాం(తి)తులు

- పొత్తులో టికెట్ మాకే అంటున్న జనసైనికులు
- విజయ కేతనం ఎగురవేస్తామంటున్న అభిమానులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : సార్వత్రిక ఎన్నికలకు అంతా సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే రాజకీయ పార్టీలు ఎన్నికల గోదాలోకి దిగేందుకు అన్ని అస్త్రాలను సంధిస్తున్నారు. పొత్తులు అధికారికంగా ఖరారు కాకపోయినా జనసేన, టీడీపీ జతకట్టేందుకు సిద్ధమంటూ జనబాహుళ్యంలో విస్తృత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లాకు ముఖద్వారమైన ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజక వర్గంలో జనసేన జెండా ఎగురవేసేందుకు ఆ పార్టీ నేతలు పావులు కదుపుతున్నారు. ఈనియోజకవర్గంలో అన్ని తానై జనసైనికులను ముందుకు నడుపుతున్న పార్టీ ఇన్చార్జ్ కాంతిశ్రీ పేరు ప్రచారం జరుగుతోంది. కాంతిశ్రీ పోటీచేస్తే గెలుపు నల్లేరుపై నడకేనన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ సెగ్మెంట్లో ఊరూ వాడా సుడిగాలిలా చుట్టుముట్టేస్తూ పార్టీని ఆమె విజయపథం వైపు నడిపిస్తున్నారు. సొంత డబ్బులతో ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. తాగునీటి సమస్య పరిష్కరిస్తూ ఎంతోమందికి దాహార్తి తీరుస్తున్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాంతిశ్రీ నాయకత్వంలో ప్రతీ గ్రామంలో పార్టీ బలోపేతానికి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. కాంతిశ్రీ కుమారుడు విశ్వక్సేన్ కూడా రాష్ట్ర పార్టీలో కీలకనేతగా తల్లికి తగ్గ తనయుడిగా నిత్యం ప్రజలతోనే ఉంటూ యువతను ఆకర్షించేలా పలు కార్యక్రమాలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఒకవైపు సోషల్ మీడియాను ఉపయోగించి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తున్నారు. జనసేనాధిపతి పవన్‌కళ్యాణ్‌తో సత్సంబంధాలు నెరుపుతున్నారు. పార్టీ తరపున రాష్ట్రంలో ఏమూల ఎలాంటి కార్యక్రమం చేపట్టినా ఈయన కీలక టీమ్‌లో ఒకరిగా ఉంటూ ముఖ్య భూమిక పోషిస్తున్నారు.

జనసైనికులకు ఎటువంటి కష్టం వచ్చినా మేమున్నామంటూ భరోసాతోపాటు వారిని అన్నివిధాలుగా ఆదుకుంటున్నారు. తల్లి, తనయులు గ్రామాల్లో సమస్యలను జనసైనికుల ద్వారా తెలుసుకుని సొంత సొమ్ముతో వాటి పరిష్కారమార్గం చూపటంలో ముందుంటున్నారని జన సైనికులు అంటున్నారు. ఈసారి ఈనియోజకవర్గంలో జనసేన జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం మీద వ్యతిరేకత, టీడీపీలో వర్గపోరు వలన కాంతిశ్రీ విజయం తథ్యమని జనసైనికులు అంటున్నారు. పార్టీ పొత్తులు

కొవ్వాడ గ్రామంలో మంచినీటి బోర్‌ను వేయిస్తున్న కాంతిశ్రీ (ఫైల్ ఫోటో)

కుదిరితే ఈ నియోజకవర్గ సీటు జనసేనకే కేటాస్తారని అంటున్నారు. ఇప్పటికే కాంతిశ్రీ నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో పర్యటించారు అని, ముఖ్యంగా మత్స్యకార గ్రామాల్లో స్వంత డబ్బులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యటంతో ఆ గ్రామాల్లో జనసేన పటిష్టం అయ్యిందని, ముఖ్యంగా కాంతిశ్రీ నాయకత్వం పట్ల మహిళా ఓటర్లు నమ్మకంతో ఉన్నారని జనసైనికులు అంటున్నారు. రాష్ట్రం మొత్తం కూడా జనసేనకు ఆదరణ పెరిగిందని, ఈసారి అధికార మార్పును ప్రజలు కోరుతున్నారని, అది కూడా ఈ నియోజకవర్గంలో గట్టిగా వినిపిస్తుందని ఈసారి ఈ నియోజక వర్గం జనసేన కైవసం చేసుకోవడం ఖాయం అని ధీమాతో జన సైనికులు ఉన్నారు.

## గిరిజన గ్రామాలలో రోడ్ల కోసం రూ.6.24 కోట్లు నిధులు మంజూరు

విశాలాంధ్ర-పాతపట్నం : మెళియాపుట్టి మండలం గిరిజన గ్రామాల్లోని 4 రహదారుల నిర్మాణానికి రూ.5.42 కోట్లు ఎంజిఎన్‌ఆర్‌ఈజీపీఎస్ నిధులు మంజూరు. నియోజక వర్గ పరిధిలోని పలు గిరిజన గ్రామాల్లో ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణానికి రూ.67 లక్షలు ట్రైకార్ నిధులు, నల్లబొంతు గిరిజన గ్రామంలో మల్టీ పర్పజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.15 లక్షలు ట్రైకార్ నిధులు, పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలం పరిధిలోని గిరిజన గ్రామాల రహదారుల నిర్మాణానికి జగనన్న ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ వారి ద్వారా రూ.5.42 కోట్లు ఎంజిఎన్‌ఆర్‌ఈజీపీఎస్ నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలిపారు. మొత్తంగా పలు అభివృద్ధి పనులకు గాను రూ.6.24 కోట్ల మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కి, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్నదొర కి, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠకర్ కు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి కృతజ్ఞతలు తెలిపారు.

## సాహితి కవిత ఇష్టాగోష్టి

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలసలో విశ్వ సాహితీ సమావేశం పొన్నాడ నర్సింహులు అధ్యక్షతన కవితా యిష్టాగోష్టి జరిగింది. ఇటీవల ఎన్టీఆర్ శతకం రచించి అవార్డు పొందిన విశ్వ సాహితీ అధ్యక్షుడు పివిఎన్ రచించిన పద్యాలు హృద్యంగా ఉన్నాయని ముఖ్యవక్త తమ్మినేని సీతారామా చార్యులు , చంద్ర శేఖరం మాష్టారు, బగాది వెంకటరావు, చంద్రమౌళి, సూర్య నారాయణ, వాసుదేవ రావు తదితరులు అన్నారు. అలాగే కర్నేన జనార్దన రావు వ్రాసిన భళిరా! తారకరామా! శతకం లోని పద్యాలను చదవగా శ్రోతలను ఆకట్టుకున్నాయి. తదుపరి బగాది బాసలు పుస్తకం రచించిన వెంకటరావు పద్యాలను చదివి పలువురు ప్రశంసించారు. అలాగే పలువురు రచయితల, కవుల రచనలను కోరుతూ ఒక కవిత్వ సంకలనం తీసుకు రావాలని ఈసమావేశంలో తీర్మానం చేయడమైనది. అలాగే నవంబర్ నెలలో విశ్వ సాహితీ వార్షికోత్సవం జరుపుటకు నిర్ణయించ డమైనది. ఈ సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

## తేజేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి : ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన బెజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన తేజేశ్వర రావు బిసాయి కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ తరవున రూ.6వేలు ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులు అందజేశారు. మరి కొంత మంది దాతలు తేజేశ్వర కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవాలని హెల్పింగ్ హాండ్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లికి అంత్యక్రియలు నిర్వహించిన కూతురు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : తల్లికి కూతురు అంత్యక్రియలు చేసిన సంఘటన ఆదివారం మండలంలోని వాకలవలసలో చోటుచేసుకుంది. ఆ గ్రామంలో నివసిస్తున్న పైడి తవిటమ్మ (50)శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది. ఆమె భర్త పైడి సూర్యారావు కూలి పని కోసం తమిళనాడులోని కోయంబత్తూరులో ఉన్నాడు. అయితే తవిటమ్మకు మృతిచెందడంతో ఆమె చిన్న కుమార్తె ఉమాదేవి దహన సంస్కారాలు నిర్వహించింది. మరణించిన తవిటమ్మకు భర్త, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. దహన సంస్కారాలు ఆచరించిన ఉమాదేవి తవిటమ్మకు మూడవ కుమార్తె. తండ్రి అందుబాటులో లేకపోవడంతో ఆ బాధ్యతను, భారాన్ని ఉమాదేవి నిర్వహించింది. మృతిచెందిన తల్లిదండ్రులకు దహన సంస్కారాలు మహిళ నిర్వహించడం ఆ గ్రామంలో తొలిసారి. ఉత్తర కర్మలు నిర్వహించేందుకు ఆడ మగ తేడా లేదని వారసులు ఆడ మగ అనే బేధం లేకుండా ఎవరైనా రుణబంధ విముక్తులు కావచ్చునని ఉమాదేవి నిరూపించింది.

## 30న 'మణిపూర్'పై రచయితల సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : మణిపూర్‌లో జరుగుతున్న పరిణామాలపై కవులు, రచయితలు స్పందించాలని అభ్యుదయ రచయితల సంఘం ఒక ప్రకటనలో పిలుపు ఇచ్చింది. ఈ నెల 30 న స్థానిక క్రాంతి భవన్లో సమావేశం ఏర్పాటు చేసినట్టు జిల్లా శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నల్లి ధర్మారావు, చింతాడ కృష్ణారావు తెలిపారు. ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో కవిత, పాటలు, మాటలు రూపంలో స్పందనలు తెలియజేయాలని వారు కోరారు.

## భూసర్వే పేరిట ఆర్థిక దోపిడీకి గురవుతున్న రైతులు

ఒక్కొక్క పంచాయితీలో లక్షలాది రూపాయిల్లో వసూళ్లు

విశాలాంధ్ర-మందస : వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న భూ హక్కుల సర్వే పేరిట మందస మండలంలోని రైతాంగం ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. మందస పంచాయితీతో పాటు మందస మండలం లోని అన్ని పంచాయతీల్లో భూమి హక్కుల గల రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. భూ సర్వే పేరిట గ్రామాల్లో పర్యటిస్తున్న విఆర్‌వోలు, సర్వేయర్లు ఎకమై కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు (పట్టాదారు పాసుపుస్తకాల్లేని రైతులు) మంజూరు చేస్తామని చెప్పి ఒక్కొక్క రైతు నుంచి పదివేల రూపాయలు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్క గ్రామ పంచాయితీలో లక్షలాది రూపాయలు రైతులు నుంచి పట్టాదారు పాసుపుస్తకాలు పేరిట వసూళ్లు చేశారు. మండలంలో కోట్లాది రూపాయలు వేలాది రైతులు నుంచి వసూళ్లు బాహాటంగా చేశారు. లక్షల్లో ఒక్కొక్క పంచాయితీలో రైతులు నుంచి డబ్బులు కలెక్షన్లు చేసిన విఆర్‌వో, సర్వేయర్లు బృందాల్లో నెలల గడుస్తున్నప్పటికీ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయడం లేదు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. బయట అధిక వడ్డీలకు అప్పులు చేసి పట్టాదారుపాసుపుస్తకాలు కోసం డబ్బులు చెల్లించిన సన్నకారు రైతులు ఆందోళన చెందుతున్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు కోసం ప్రతీ రోజు సచివాలయాల చుట్టూ డబ్బులు గుంజుకున్న వారి అచూకీ కోసం కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు కోసం నేరుగా బాహాటంగా ఒక్కొక్క పంచాయతీలో రైతులు నుంచి లక్షల్లో వసూళ్లు చేయడం పట్ల చర్చనీయాంశమైంది. డబ్బులు తీసుకున్న విఆర్‌వోలు, సర్వేయర్లు బృందాలను రైతులు అక్కడికక్కడే సచివాలయాల వద్ద నిలదీస్తుంటే మీరిచ్చిన సొమ్ములు తహశీల్దార్లు, ఆర్‌డివో కార్యాలయాలకు ముట్ట జెప్పడం అయిందని, పాసుపుస్తకాలు వస్తాయని నెలలు తరబడి భరోసా ఇస్తూ కాలం గడుపుతున్నారు. పట్టాదారు పాసుపుస్తకం కోసం కలెక్షన్లు వ్యవహారం ఇలా ఉంటే రైతులు వద్ద పట్టాదారు పాసుపుస్తకం ఉన్నప్పటికీ రైతులకు చెందిన భూమి కొలతల్లో తేడా ఉందంటూ తప్పులు సరిదిద్దాలంటూ ఒక్కొక్క రైతు నుంచి వెయ్యి రూపాయలు అక్రమంగా వసూళ్లు చేస్తున్నారు. ఈ విషయంలో రైతులకు సర్వేయర్లు, విఆర్‌వోలు టోపి వేస్తున్నారు. మండలంలో సొంత పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న వేలాది మంది రైతుల నుంచి వెయ్యి రూపాయలు చొప్పున్న ఇలా కోట్లాది రూపాయలు కలెక్షన్లు చేశారు. పంచాయతీల్లో బాహాటంగా కలెక్షన్లు అవుతున్నప్పటికీ అడిగే నాథుడే కరువయ్యారు. తక్షణమే వసూళ్లు దందా వ్యవహారంపై ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ పరామర్శ

విశాలాంధ్ర-సోంపేట : మండలం పాత్రపురం గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన మెట్ట వరప్రసాద్ కుటుంబాన్ని ఇచ్ఛాపురం మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ఆదివారం పరామర్శించారు. కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ సర్పంచ్ పాతిన శేషగిరి, నాని, అశోక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పైల రామారావు కుటుంబ సభ్యులను సిరిపురం పరామర్శ

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం దువ్వారి వీధికి చెందిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పైలా బాబ్జీ చిన్నాన్న కీ,,శే,, పైలా రామారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ఆయనతో పాటు ఇసై రమేష్,పడాల రాజారావు, పడాల తిరుపతిరావు మరియు సిరిపురం మిత్రబృంద సభ్యులు ఉన్నారు.

## 33 కేవీ వైరు పడి యువకుడి మృతి

- విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి
- గ్రామంలో విషాద ఛాయలు

విశాలాంధ్ర-పొందూరు: మండల కేంద్రం పొందూరుకు చెందిన రిక్షాకార్మికుడు గొర్లె రాము, జయలక్ష్మి పెద్ద కుమారుడైన గొర్లె వసంత కుమార్(27) ఆదివారం ఉదయం 10.45 గంటల సమయంలో రాజాం రహదారిలో సిస్టం కళాశాలకు సమీపంలో ఉన్న సర్వీస్ సెంటర్ వద్ద ఉన్న వసంత కుమార్ ఎదురుగా ఉన్న చికెన్ సెంటర్ ప్రక్క 33బై11 కేవీ విద్యుత్ వైర్లు సర్క్యూట్లో తెగిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించాడు. చికెన్ సెంటర్లో ఉన్న పనివాళ్ళను రక్షించాలనే ఉద్దేశ్యంతో పరుగున వెళ్ళి సెంటర్లో ఉన్నవాళ్ళు బయటకు రావాలని కేకలు వేసాడు. అయితే ఊహించని విధంగా విద్యుత్ వైర్లు తెగి యువకుడు వసంత్‌పై పడింది. అధిక విద్యుత్ ప్రవహించే వైరు మీద పడడంతో 20 అడుగుల దూరంలో విసిరివేయబడ్డాడు. వెంటనే తేరుకున్న చికెన్ సెంటర్ పనివాళ్ళు సమీపంలో ఉన్నవాళ్ళు విద్యుత్‌శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో విద్యుత్‌ను నిలిపివేశారు. కొనఊపిరితో ఉన్న యువకుడిని పొందూరు ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు సిబ్బంది గుర్తించారు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు రాము, జయలక్ష్మి, సోదరుడు శివ వసంత్ మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం:** విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి, వసంత్ మరణానికి కారణమని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే వైరులు దెబ్బతిన్నాయని మరమ్మత్తులు నిర్వహించాలని కొంతమంది విద్యుత్‌శాఖ ఏఈ దుర్గాప్రసాద్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. చర్యలు తీసుకోలేదని ఇంతలోనే ప్రమాదం జరిగిందని ఇది ముమ్మాటికీ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమని ఆరోపణలు వినిపిస్తున్నారు. మృతిని కుటుంబానికి న్యాయం చేయాలని యువకులు, స్నేహితులు పట్టుబట్టడంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించడానికి కొంత ఆలస్యం జరిగింది. తరువాత ఎస్ఐ లక్ష్మణరావు కేసు నమోదుచేసి మృతదేహాన్ని శ్రీకాకుళం తరలించారు.

## గంజాయి కేసులో మహిళ అరెస్ట్

విశాలాంధ్ర-జలుమూరు: గంజాయితో పట్టుబడిన కేసులో 7వ ముద్దాయిగా జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామానికి చెందిన బృందావతీ రోలో ను అరెస్టు చేసినట్లు జలుమూరు ఎస్సై పారినాయుడు తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా ఈమెను శనివారం అరెస్టు చేశామని ఎస్సై ప్రకటించారు. గంజాయితో పట్టుబడిన కేసులో ఇప్పటికే ఆరుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ కేసును నరసన్నపేట సీఐ రాము దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పేదలకు లేవు... పెద్దలకే ఇళ్ల పట్టాలా...?

విశాలాంధ్ర-జలుమూరు : ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఇళ్ల పట్టాలు పెద్దలకే దక్కుతున్నాయని నగిరికటకం గ్రామానికి చెందిన భేరి ప్రసాదరావు, మెట్ట సత్యం, చింతాడ కోటి, తోట కేశవ అధికారులను నిలదీశారు. నగిరికటకంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం రసాభాసగా మారింది. జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు ఇచ్చిన వాటిని ఇతరులకు అమ్మి స్థానిక అధికార పార్టీ నాయకులు లబ్ధి పొందుతున్నారని ఆరో పించారు. గతంలో తమ అధీనంలో ఉన్న భూమిని గ్రామ కంఠం పేరుతో జగనన్న కాలనీకి ఇచ్చారని తమకు ఆ స్థలంలో ఇళ్ల పట్టా ఇవ్వాలని కోట కేశవరావు అధికారులను నిలదీశారు. మర్రివలసలో జరిగిన కార్యక్రమానికి సర్పంచిగా తనకు సమాచారం లేదని గోవిందరావు ఆవేదన వ్యక్తంచేశారు.

## హెచ్‌ఎంకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర - హిరమండలం : మండల కేంద్ర హిర మండలం 2 సచివాలయం నకు ఎదురుగా ఉండే ప్రేమ సాయి వృద్ధాశ్రమంలో ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఎంఈఓగా పదోన్నతి పొందిన యుఎస్ఎన్ మూర్తి మాస్టారును ఆశ్రమ కోఆర్డినేటర్ ఎస్ సాయిబాబా, ఆశ్రమ సభ్యులు బి సురేష్ (చంటి మాస్టారు), ఆశ్రమ వాసులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆశ్రమ కోఆర్డినేటర్ సాయిబాబా మాట్లాడుతూ హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మూర్తి మాస్టారు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, పిల్లలతో మమేకమవుతూ ఉన్నత విలువలతో కూడిన విద్యను అందజేశారని, పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం వచ్చేటట్టు కృషి చేశారని, ఆశ్రమానికి తన సేవలు చాలా అమోఘమని ఆయన పేర్కొన్నారు. మూర్తి మాస్టారు మాట్లాడుతూ హిరమండలం గ్రామ ప్రజలు చాలా మంచివారిని, ఇట్లాంటి గ్రామాన్ని విడిచిపెట్టి వెళ్లడం మనసులో బాధ ఉన్నా వెళ్లక తప్పడం లేదని, ఆశ్రమ అభివృద్ధిలో భవిష్యత్తులో తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎస్ ఉపాధ్యాయులు ప్రసాదరావు మాస్టారు, జగదీష్ మాస్టారు, సుశీల మేడం, మేనేజర్ జయరాం, ఆశ్రమ వాసులు పాల్గొన్నారు.

## కండ్ల కలకలను నిర్లక్ష్యం చేయకండి

విశాలాంధ్ర-పొందూరు: కండ్ల కలకను ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని రొటేరియన్ సప్పటి వసంతరావు, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ అన్నారు. గత కొద్ది రోజుల నుండి జిల్లాలో కండ్లకలక వ్యాధి మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా వ్యాప్తి చెందుతున్న పరిస్థితులలో సప్పటి వసంతరావు రోటరీ క్లబ్ శ్రీకాకుళం మరియు ప్రభావతి జాగృతి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కస్తూరిబా విద్యాలయం, లోలుగు పాఠశాలలో కండ్ల కలకపై విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కండ్లకలక ఒక రకమైన వైరస్ కారణంగా ఒకరి నుండి మరొకరికి అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతున్నదని అన్నారు. ఈ వ్యాధి లక్షణాలు ప్రధానంగా కంటిలో ఎరుపు చారలు, మంట, దురద, కళ్ళు అంటుకుపోవడం ,పుసికట్టడం, నొప్పి మరియు నీరు కారడంగా ఉంటుంది. ఈ కంటి కండ్ల కలకకు యాంటీబయాటిక్ చుక్కల మందు మాత్రమే రోజుకు నాలుగు సార్లు వేసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ స్టెరాయిడ్ కంటి చుక్కల మందు, పసర మందులు, ఉల్లిపాయ రసము వేయరాదు. కళ్ళను రోజుకు నాలుగు నుండి ఆరుసార్లు పరిశుభ్రమైన నీటితో కడుక్కొని కంటి చుక్కల మందు నేత్ర వైద్యుని సలహా మేరకు వేయవలెను. ఒకరు వాడిన రుమాలు కర్చీఫ్లు టవల్స్ సబ్బులు కాటుక వేరొకరు వాడరాదు. విటమిన్ సి ఉన్న కమల,బత్తాయి, ఉసిరి,జామ వంటి పళ్ళను, ఆకుకూరలను బాగా తీసుకోవాలని సూచించారు. కండ్ల కలక ఉన్న విద్యార్థులకు వసంతరావు కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా కంటి చుక్కల మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర అధ్యాపకులు శాలిని, సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తపేటకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తా

### ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం కొత్తపేట పంచాయతీ అన్ని కాలనీలకు సీసీరోడ్లు, డ్రైనేజీలులతో పాటు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించటం జరుగుతుందని స్థానిక మండలపరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. వీరు ఆదివారం కొత్తపేట పంచాయతీ అనుపమ సినిమాహాల్ పక్క కొండనుంచి మెయిన్‌రోడ్డు వరకు (కోట ప్రకాష్ వీధి) సుమారు 8లక్షల వ్యయంతో నిర్మించబోయే డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట పంచాయతీలో కొత్తగా నిర్మించి చాలా కాలనీలకు సీసీరోడ్లు, డ్రైనేజీలు లేవని, అలాగే కొన్ని కాలనీలకు సీసీరోడ్లు, డ్రైనేజీలు మరమ్మత్తులకు గురయ్యాయని సర్పంచ్ రఘుపాత్రిని సావిత్రి, ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ తమ దృష్టికి తీసుకువచ్చారని వీటిని విడతల వారిగా అన్ని కాలనీలకు మౌళిక సదుపాయాలు కల్పించటం జరుగుతుందని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు,

## ఉన్నన్నాళ్లూ... సేవలందించండి!

### - జనసేన పార్టీ నాయకులు చైతన్య

విశాలాంధ్ర - మెళియాపుట్టి: ఎమ్మెల్యేగా ఎన్నికై నాలుగు సంవత్సరాలు పైబడినప్పటికీ గ్రామాలలో జరిగిన అభివృద్ధి ఏంటో అందరూ చూశారని, ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆయా సమస్యలు పరిష్కరించే దశగా ఉన్నన్నాలు సేవలు అందించండని పాతపట్నం జనసేన పార్టీ నాయకులు గేదెల చైతన్య అన్నారు. నియోజవర్గ ఇన్చార్జ్ చైతన్య ఆధ్వర్యంలో మెళియాపుట్టి మండలం, గొట్టిపల్లి పంచాయతీలో ఆదివారం నాడు జరిగిన గిరిజనసేన కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గిరిజనుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం పూర్తిస్థాయిలో లేకపోవడం, చాలా ప్రాంతాలలో నెట్వర్క్ వంటి సమస్యల లేక నెలవారీగా రేషన్ సరుకులు, పెన్షన్లు తదితర వాటిని తీసుకోవటానికి ఆయా గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు సైతం అత్యవసర పరిస్థితుల్లో వైద్యం నిమిత్తం వెళ్లేందుకు సరియైన రోడ్డులు సౌకర్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. గ్రామాలలో తిరిగి వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దశగా గిరిజనులకు అన్ని విధాలుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని గేదెల చైతన్య అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యతో పాటు జనసేన నాయకులు దుక్క బాలరాజు, సవర రామమూర్తి, లక్ష్మీపురం కిరణ్ కుమార్, సవర వెంకటేష్, చింతల ప్రశాంత్, సలాన షణ్ముఖరావు, సవలాపురం చంటి, పిట్ట హరికృష్ణ తదితరులున్నారు.

## నీరుగారుస్తున్న జగనన్న సురక్ష

విశాలాంధ్ర-మందస: ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచితంగా పలు రకాల సేవలు అందించాలన్న ఆశయం మండలంలో శతశాతం నెరవేరే పరిస్థితులు కనిపించడం లేదు. దీంతో జగనన్న సురక్ష కార్యక్రమం నీరుగారిపోతుంది. మందస మేజర్ పంచాయితీతో పాటు మండలంలో పలు పంచాయితీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. సి.ఎం వై.ఎస్.జగన్ ఉచితంగా సేవలు సురక్ష కార్యక్రమంలో పేర్కొన్న అంశాల అందివ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సచివాలయం ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి సురక్ష కార్యక్రమంలో భాగంగా ఉచిత సేవలకు సంబంధించిన ధరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించారు. ఈ ధరఖాస్తులో సగానికి పైగా సచివాలయాల్లో పెండింగ్ ఉంచారు. జనన, మరణాలు సర్టిఫికేట్లు, కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు కోసం వచ్చిన ధరఖాస్తులతో పాటు ఇలా అనేక రకాలైన ధరఖాస్తులు పెండింగ్‌లో ఉంచారు. ముందు ప్రజల ఇళ్లకు వెళ్లి ఉచిత సేవలను చెప్పారు. ఇప్పుడు లంచం రూపంలో డబ్బులు చెల్లిస్తేనే దృవీకరణ పత్రాలు ఇస్తామని దృవీకరణ పత్రాలు మంజూరు చేసే ఉద్యోగులు, వివిధ ధరఖాస్తుల్లోని అంశాలు పరిష్కరించాలన్న డబ్బులు చెల్లించాలన్న డబ్బులు చెల్లించాల్సిందేనని ధరఖాస్తుదారులకు సమాధానాలు ఇవ్వడం పట్ల సురక్ష కార్యక్రమంపై చర్చ సాగుతోంది. వైసీపీ ప్రభుత్వాన్ని అప్రతిష్టి పాల్జేసే విధంగా ఉద్యోగులు వ్యవహారిస్తున్నరన్న విమర్శలు ఉన్నాయి. ఇటువంటి వ్యవహారం సాగుతుండడంతో అధికార, ప్రజాప్రతినిధులకు కూడా చెడ్డ పేరు వస్తుందని పార్టీ శ్రేణులు అంటున్నారు.

## డ్రైవర్ రామారావుకు కారు యూనియన్ చేయూత

విశాలాంధ్ర - హిరమండలం: మండలకేంద్రమైన హిర మండలం పెద్ద కోరాడ వీధికి చెందిన రామారావు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఓ భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనకు కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో స్థానికులు స్పందించి రామారావును శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్ కు తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న హిరమండలం చెవిటమ్మ తల్లి కారు డ్రైవర్స్ యూనియన్ సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3,400 ఆర్థిక సాయం చేశారు. సాయాన్ని ఆదివారం హిర మండలం పెద్ద కోరాడ వీధికి చెందిన సురేష్ మాస్టారు కు అందించారు. సాయం చేయాలనుకునే దాతలు 94913 83098, 9010402442, 94402 52527 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## రాజగోపాలరావుతోనే జిల్లా సస్యశ్యామలం : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మాజీ పార్లమెంటు సభ్యులు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావుతోనే జిల్లా సస్యశ్యామలం అయిందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆదివారం మండలం శ్రీజగన్నాథపురం పంచాయతీ పొడుగుపాడు గ్రామపరిధిలో జాతీయ రహదారిలో కొత్తగా ఏర్పాటు చేసిన బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహ అవిష్కరణలో అయన పాల్గొన్నారు, ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రాజగోపాలరావు ఆరు పర్యాయాలు పార్లమెంటు సభ్యులుగా ఏకదాటిగా జిల్లాలో ఆదిపత్యం వహిస్తూ అనేక బృహత్కరమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. తనకు కేటాయించిన మంత్రి పదవిని సైతం శాదిస్తూ జిల్లాకు వంశధార ప్రాజెక్టు తీసుకువచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయరాన్నారు. అనగారి, అంతరించిపోతున్న కాళింగ కులాన్ని బీసీ జాబితాల్లో చేర్పించి కుల ఉన్నతిని పాటుపడ్డారన్నారు. అటువంటి మహనేత బావితరాలకు కూడా పరిచయం చేసేందుకు గాను వాడవాడల ఆయన విగ్రహాల స్థాపన ఎంతైన అవసరమని హితవు పలికారు. ఇదిలా ఉండగా ఆముదాలవలస నుంచి రాజకీయాలకు సెంటిమెంటు ప్రారంభమైందని, అక్కడ నేనే గెలిస్తే రాష్ట్రంలో వైసీపీ గెలుస్తుందని, కూన రవికుమార్ గెలిస్తే రాష్ట్రంలో టీడీపీ గెలుస్తుందని, బొడ్డేపల్లి సత్యవతి గెలిస్తే రాష్ట్రంలో కాంగ్రెష్ గెలుస్తుందని అనాడు బొడ్డేపల్లి రాజగోపాలరావుతోనే కాంగ్రెష్ పార్టీ అంతమైందని సీతారాం చమత్కరించారు.

**బీఆర్ఆర్‌ను కులానికికే పరిమితం చేయవద్దు-కూన రవి :** బొడ్డేపల్లి రాజగోపాలరావును కేవలం ఒక్క కులానికే పరిమితం చేయవద్దని, ఆయన తెచ్చిన ఫలాలను అన్ని జాతులు, వర్గాలవారము అనుభవిస్తున్నామని రాజగోపాలరావు ఖ్యాతిని జిల్లాకు అంకితం చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అద్యక్షులు కూన రవికుమార్ అన్నారు. ఆయన ఆదివారం పొడుగుపాడు గ్రామం వద్ద బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహ అవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజకీయాలు ఎవ్వరికి శాశ్వతం కాదని మనం చేసే మంచి పనులే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అటువంటి కోవకు చెందినవారే రాజగోపాలరావుయని ఆయన

కొనియాడారు. అనాడు కాంగ్రెస్ పార్టీలో చేరుతూనే జిల్లా ఖ్యాతిని దేశ స్థాయిలో ఇనుమడింపజేసి చరిత్ర సృష్టించిన ఘనత రాజగోపాలరావుకే దక్కిందన్నారు. మొదట వంశధార ప్రాజెక్టును రాజగోపాలవు తీసుకువస్తే రెండువ ఫేజ్ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మంత్రిగా తమ్మినేని సీతారాం తీసుకువచ్చి దిగువ రైతులకు సాగునీరు అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన చైర్మన్ పేరాడ తిలక్, జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జీ దువ్వాడ వాణి, కేంద్రమాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఆముదాలవలస మాజీ శాసన సభ్యురాలు బొడ్డేపల్లి సత్యవతి, వైకాపా జిల్లా మహిళ అద్యక్షరాలు చింతాడ మంజు, స్థానిక సర్పంచ్ నూక సత్యరాజు, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, విశ్రాంతి జడ్జి బొడ్డేపల్లి రామారావు, డాక్టర్ బలగ మురళి, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నియామక నోటిఫికేషన్ ఏది...?

- ఏపీఆర్ ఈఐఎస్ జాడే లేదు
- ఆప్జాన్ టెక్నాలజీ అజమాయిషీ
- ప్రిన్సిపాల్ ఒంటెద్దు పోకడ

విశాలాంధ్ర-ఆముదాలవలస : ప్రభుత్వం అందరికీ అందుబాటులో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపడుతుంది. ఆయా సంస్థల్లో నియమించిన ఉన్నతాధి కారుల చేతివాటం, నియంతృత్వ పోకడలు కారణంగా నిర్వహణ తీరు మారుతోందనే చెప్పాలి. నియామకాలలో నిబంధనలు పాటించకుండా చేతివాటం ప్రదర్శించి నియామకాలు జరుపుతున్నారని ఆరో పణలు ఉన్నాయి. మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపాల్ వ్యవహార శైలిపై అనేక అనుమానాలు వెలలవుతున్నాయి. ఆయన ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసి ప్రశ్నించిన వారి పై సైన్యంతో దాడి చేయిస్తూ పబ్బం గడిపే స్తుంటారు అనే వాదన వినిపిస్తుంది. పాఠ శాలకు మంజూరైన వివిధ పోస్టుల భర్తీకి వచ్చిన దరఖాస్తులను గ్రామాలలో వారికి పార్టీలను ఆపాదించి తిరస్కరించినట్లు తెలిసింది. కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశానికి వచ్చిన దరఖాస్తులను కూడా స్థలాభావం కారణంగా తిరస్కరించినట్లు తెలిసింది.

**ఏపీ ఆర్.ఇ.ఐ.ఎస్ వెబ్సైట్ ఎక్కడ...** ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ వెబ్సైట్ జ్యోతిబా పూలే పాఠశాల నియామకాలకు దూరం కావడం విశేషం. అధికారిక వెబ్సైట్లో అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ దరఖాస్తు ఆహ్వానించాలి. రిక్రూట్మెంట్ బోర్డు నోటిఫికేషన్ పబ్లిక్ డమైన్లో విడుదల చేయాలి. పాఠశాల ఏర్పడిన నుండి ఇప్పటివరకు సుమారు 23 వివిధ రకాల పోస్టులను

భర్తీ చేశారు. ఆర్.బి డొమైన్ లో పరీక్ష తేదీలు హాల్ టికెట్ తదితర అంశాలు ఉండాలి. బైలింగ్వల్ (ద్విభాషా) పరీక్ష పత్రం నిర్వహించాలి. మొదటి పేపర్లో కామన్ ఫర్ ఆల్, రెండవ పేపర్లో బహుళైచిక ప్రశ్నలు ఆఫ్లైన్ ఓ ఎం ఆర్ షీట్ పద్ధతిలో పరీక్ష నిర్వహించాలి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పనిసరి. అయినప్పటికీ ఒక్క నియామావలిని కూడా పాటించకుండా నియామకాలు చేపట్టారు అన్న విమర్శలు ఉన్నాయి.

– ఆప్జాన్ టెక్నాలజీ ప్రైవేట్ ఏజెన్సీ... ఆప్జాన్ టెక్నాలజీ అనే ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వ సర్క్యులర్ విడుదల చేసింది. ఆప్కాస్ ఉన్నప్పటికీ ప్రైవేట్ ఏజెన్సీకి నియామక ప్రక్రియలు అందించటం పై నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారు. పురుగు సేవలు విధానంలో ప్రైవేట్ ఏజెన్సీల అజమాయిషి ద్వారా నియామకాలు పక్కదారి పడు తున్నాయి అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. క్రమశిక్షణ పూరితమైన అభ్యుదయ సమాజ నిర్మాణ శక్తిగా యువతరం ఎదగాలంటే బోధన, శిక్షణ లు అత్యంత ఉన్నతంగా ఉండాలి. అటువంటి పరిస్థితి ఈ కళాశాలలో కనిపించిన దాఖలాలు లేవు.

– ప్రిన్సిపల్ ఒంటెద్దు పోకడలు... జ్యోతిబాపూలే పాఠశాలలో ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన నాట్ నుంచి ఒంటెద్దు పోకడలతో విధులు నిర్వహిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. ఈయన ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసి ప్రత్యర్థులపై ఉసిగొల్పటంలో దిట్టగా భావిస్తారు. ఈయన వ్యవహార శైలి పరిశీలిస్తే నియంతృత్వ పోకడ స్పష్టంగా కనిపిస్తాదని ఆరోపణలు ఉన్నాయి.

ఇటీవల బైపీసీ ఎంపీసీ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు గాను దరఖాస్తులు అధికంగా వచ్చినప్పటికీ ఒక్కో సెక్షన్ కి 15 మంది వంతున ప్రవేశాలు కల్పించి మిగిలిన వారిని తిరస్కరించినట్లు తెలిసింది. ప్రస్తుతం మంజూరైన పోస్టులకు కూడా ఏజెన్సీలు ఉన్నప్పటికీ ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విధానం ద్వారా ప్రతిభకు ఆస్కారం ఉండదని నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులతో పాటు విద్యాశాఖ అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జీడికి మద్దతు ధర కల్పించాలి

జీడి రైతుల సంఘం కన్వీనరు తెప్పల

విశాలాంధ్ర-పలాస : రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీడి పంటకు మద్దతు ధర కల్పించాలని, జీడి పంటను పంటల జాబితాలో చేర్చి ఆర్బికెల ద్వారా కొనుగోలు చేయాలని జీడి రైతు సంఘం కన్వీనరు తెప్పల అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం కాశీబుగ్గలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వద్దతితో నిరసనలు తెలియజేసినప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు జీడి వంటను పంటల జాబితాలో చేర్చాలేదని అన్నారు. జీడి పంటను పంటల జాబితాలో చేర్చి 80కేజీల జీడి పిక్కల బస్తా 16వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని, ఆర్బికె ద్వారా జీడిపిక్కలు కొనుగోలు చేయాలని అన్నారు. జీడి రైతుల మద్దతు ధర పోరాటం విస్తృత పరిచాలని అన్నారు. ఇటీవల పురుగుల మందు తాగి మృతి చెందిన మాకన్నపల్లి గ్రామానికి చెందిన జీడి రైతు సైని సింహాచలం మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. మృతి చెందిన సైని సింహాచలంకు ప్రభుత్వం 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీడికి మద్దతు ధర కల్పించాలని లేకపోతే ఈ నెల 28న నిరసన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో కోనారి మోహనరావు, సాతుపల్లి కాంతారావు, అంబటి రామక్రిష్ణ, బత్తిని లక్ష్మీనారాయణ, రెయ్యి గణపతి, కుత్తుం వినోద్, కుత్తుం ఢిల్లీరావు, లండ భోజరాజు, కొర్ల హేమారావు చౌదరి, గొర్ల చలపతిలు పాల్గొన్నారు.

## ఒకే వేదికపై ఆమదాలవలస నాయకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఒకే వేదికపై కనిపించడం అరుదుగా జరుగుతుంది. ఒకవేళ వారంతా ఒకే వేదిక పైకి వచ్చినప్పటికీ చెరోవైపు ఉంటారు. శ్రీజగన్నాపురం, బొడ్డపాడు పంచాయతీలకు చెందిన కళింగ కులస్థులు కొటబొమ్మాలి మండలం పొడుగుపాడు జాతీయ రహదారి వద్ద ఆదివారం స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఇది కనిపించింది. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గంకు చెందిన వైకాపా నాయకులు స్పీకర్ తమ్మినేని సీతారాం, టీడీపీ నుంచి తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు కూన రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి కనిపించారు. దీంతో ఈ సమావేశానికి వచ్చిన ప్రజలు, నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

## నడకతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : యాంత్రిక జీవితానికి సంపూర్ణ ఆరోగ్యం ఇచ్చేది ఒక్క నడక మాత్రమేనని వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు 102 మాజీ గవర్నర్లు జి.ఇందిరాప్రసాద్, గుడ్ల సత్యనారాయణ, పి.జి.గుప్తా లు అన్నారు. పైసా ఖర్చు లేని వ్యాయామం నడక మాత్రమేనని, అనేక రోగాలు నడక ద్వారా మటుమాయం అవుతాయన్నారు. ఆదివారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగరంలో ఉన్న వాకర్స్ క్లబ్స్ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరానికి గాను గవర్నర్ ఎంపిక కొరకు వివిధ క్లబ్స్ ప్రతినిధులు అభిప్రాయాలను స్వీకరించారు. ముందుగా వాకర్స్ ఇంటర్నేషనల్ లక్ష్యాలు, క్లబ్స్ చేపట్టవలసిన సామాజిక సేవలు వివరించారు. వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకోవటంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టా లని నిర్ణయించారు. కాలంతో పాటు జీవనశైలి కూడా మారుతుందని ఉదయం నుండి సాయంత్రం వరకూ ఉరుకు పరుగుల జీవితంలో ప్రతీ ఒక్కరూ వాకింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి మనిషి ఆరోగ్యాన్ని చేజేతులా కబలిస్తున్నాయని వీటి నుండి తప్పించికునేందుకు నడక ఒక్కటే మార్గమని అన్నారు.ప్రతీ రోజు ఒకగంట నుంచి రెండు గంటలు వాకింగ్ చేయటం వల్ల ఒంట్లో కొవ్వు, రక్తపోటు వంటివి తగ్గించికోవొచ్చని ఉద్యాన వన శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి.ప్రసాద్ అన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శంఖుస్థాపన జరిగిన యోగాభవన్ నిర్మాణానికి సంబంధించి శరవేగంగా పనులు జరపటానికి అందరూ సహకరించాలని స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్.జోగినాయుడు, బి.వి.రవిశంకర్, బి.దేవీప్రసాద్, డాక్టర్ జి.నారా యణరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సామాజిక వనాలు పెంపకానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న స్టార్ వాకర్స్ క్లబ్ కోశాధికారి బి.దేవీప్రసాద్ ను వాకర్స్ ప్రతినిధులు సత్కరించి, వారి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు కొంఖ్యాన మురళీ, నాగేశ్వరరావు, బి.జగదేశ్వర రావు, ఐకె.రావు,ఎన్. ఈశ్వరరావు, జి.సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ ఎన్నికలు లేకుండా ఏకాభిప్రాయంతో గవర్నర్ ఎంపిక జరగాలని సూచించారు. గవర్నర్ రేసులో ఎస్.సంజీవరావు, కొంఖ్యాన మురళీ లు నిలిచారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు గొర్లె వాసుదేవ రావు, డాక్టర్ గజల్స్ వాసుదేవ్ ,ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల వ్యాయమ ఆచార్యులు డాక్టర్ అడపా మోహన్రాజ్, ఎన్. ఉపేంద్ర, ఎం.మల్లిబాబు, వై. మోహన్, బహదూర్ భాషా, వివిధ వాకర్స్ క్లబ్స్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఉత్తమ సేవలు అందించే స్టార్ వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు సింహాద్రి వేణుగోపాల్,గోలీ సంతోష్, ఉమామహేస్వరరావు లను,మహాత్మా గాంధీ ఫెలోషిప్‌లో సభ్యులుగా చేరిన సింహాద్రి వేణు గోపాల్ కుమారులు వివేక్, వీరేంద్రలను అభినందించారు.

## 300 గోవులకు 8 బస్తాల దాణా పంపిణీ



విశాలాంధ్ర-సోంపేట : మండలం బారువ గోశాలలో సుమారు 300 గోమాతలకు 8 బస్తాల దాణా మరియు అటుకులు, బెల్లం, అరటిపళు స్థానిక రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీను, సెక్రటరీ పి.వి.కృష్ణారావు ఆధ్వర్యంలో సీనియర్ రోటేరియన్ వడ్డి శివశంకరరావు సౌజన్యంతో ఆదివారం ఆహారంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు టి.వి.రమణ, పైడిశెట్టి మధు, మద్ది శ్రీను, నగిరి జ్ఞానానంద బెనర్జీ, సిఎస్ఆర్ శ్రీను, చలపతి, రోటరాక్ట్ ప్రెసిడెంట్ గుంటుకు బెనర్జీ, సెక్రటరీ మనీ, మిన్నారావు, సంతు, శ్యామ్, మణి సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ రక్తదాన శిబిరం

విశాలాంధ్ర -అరసవల్లి : తలసిమియా, సికిల్ సెల్ ఎనీమియా బాధిత పిల్లలు రక్తం లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖలో దిగువ స్థాయి తరగతులలో పనిచేయుచున్న బొత్స జగదీష్, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్మోహన్ రావు నుండి స్ఫూర్తి పొంది రక్త నిధి కేంద్రంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 35 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన్ రావు రిబ్బన్ కత్తిరించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరత అధికంగా ఉందని, తలసిమియా బాధితు పిల్లలు రక్తం కొరత వలన ప్రాణాపాయ స్థితికి చేరుకున్న విషయాన్ని గమనించి మా సిబ్బంది రక్తదాన శిబిరం చేయించడం సంతోషమని కొనియాడారు, ఈ స్ఫూర్తితో మరి కొంతమంది యువత స్వచ్ఛంద రక్తదానం చేయడానికి ముందుకు రావాలని చేయి చేయ కలిపి తలసిమియా పిల్లలు రక్షణ కొరకు విరువుగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ నిర్వహణ కర్త బొత్స.జగదీష్, రక్తదాన శిబిర నిర్వహణలో సహకారం అందించిన పి.తవుడు, టి.మోహన్ కృష్ణ, జామి. శబరీష్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు కే.సత్యనారాయణ, పి చైతన్యకుమార్, బి. చిన్మయ్‌రావు, బి సతీష్ కుమార్, ఏ. నర్సింగరావు ఆయుష్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## మీనామృతం పంటలలో గ్రోత్ ప్రమోటర్‌గా పనిచేస్తుంది

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలం లో ప్రకృతి వ్యవసాయ భాగంలో భాగంగా సిబ్బంది ఆదివారం క్లస్టర్ గ్రామాలైన చేపేనపేట, జీకే వలస, కొత్తవలస మరియు నిమ్మతొర్లువాడ గ్రామాల్లో రైతులు చేత పంటల యొక్క నాణ్యత పెరగడానికి అవసరమైన మీనామృతం అనే ద్రావణాన్ని తయారు చేయించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌చార్జి నక్క చిరంజీవిరావు మాట్లాడుతూ ఈ ద్రావణాన్ని పంటలపై పిచికారి చేయడం వలన పంట లో పోషక విలువలు పెరిగి నాణ్యమైన దిగుబడి వస్తుందని అన్నారు. చేపల వ్యర్థాలు మరియు బెల్లాన్ని ఉపయోగించి ఈ ద్రావణాన్ని తయారు చేస్తారని ఇది ఆరు నెలల వరకు నిల్వ ఉంటుందని అన్నారు. పంటలకు మీనామృతం మంచి వృద్ధి ద్రావకంగా పనిచేస్తుందని తెలిపారు. ద్రావణాలను రైతులు సొంతంగా తమ వద్దనే తయారు చేసుకుని పంటలపై వినియోగించి మంచి దిగుబడులను పొందవచ్చునని తెలియజేశారు.

## ఆదిత్యుని దర్శించుకున్న ఆర్‌కె మీనా

విశాలాంధ్ర- అరసవల్లి: ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని ఆదివారం ఉదయం అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ (ఆపరేషన్స్) గ్రేహౌండ్స్‌అండ్ ఆక్టోపస్ ఆర్ కె మీనా దేవాలయంనకు విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు.

## స్వరాజ్యం కోసం గళమెత్తిన యోధుడు తిలక్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్వరాజ్యసాధన జీవిత ధ్యేయంగా పోరాడి ప్రజలను స్వాతంత్ర ఉద్యమం వైపు నడిపించిన ఘన కీర్తి లోకమాన్యం బాలగంగాధర్ తిలక్ దేనని గాంధీ స్మారక నిధి రాష్ట్ర సభ్యులు ఎం. ప్రసాదరావు, అవదాన పండితులు పైడి హరినాధరావు పేర్కొన్నారు. స్వతంత్ర్య సమరయోధులు బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు నగరంలోని గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధులవనంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమాన్ని ప్రజల ఉద్యమంగా మల్చడంలో బాలగంగాధర్ తిలక్ కీలకంగా పని చేశారన్నారు. బ్రిటిష్ వారి ఆంక్షలు ఎదిరించి ఎంతో నేర్పుగా వినాయక చవితి ఉత్సవాలను వాడవాడల్లో జరిపించడం ద్వారా స్వాతంత్రోద్యమాన్ని పరుగులు పెట్టించారన్నారు. తొలుత గాంధీ మందిరం కమిటీ ప్రతినిధులు జామీ భీమశంకర్, పందిరి అప్పారావు, మెట్ట అనంతం భట్లు, కొంక్యాన వేణుగోపాల్, నక్క శంకర్రావు, శాస్త్రీ, రాజారావు తదితరులు తిలక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.